స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 86 | శుక్రవారం, 14 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 86 | FRIDAY, AUGUST 14, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆదేశం

2 లో..

## త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్..

- దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ మిగతా 2లో..

## రాయదుర్గం భూవేలం ఆపాలి

- ప్రభుత్వ భూముల జాడ లేకుండా మాయం
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మిగతా 2లో..

## పిల్లల ఆరోగ్యంతో ఆటలొద్దు

- ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే
- మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం
- కేంద్రానికి సుప్రీం చురకలు



న్యూఢిల్లీ: అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు మిగతా 2లో..

## మైనార్టీ రిజర్వేషన్లు కాంగ్రెస్‌తోనే

- కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి
- మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




2

# గత పథకాలకు తోడు రెట్టింపు సంక్షేమం

- వాళ్లు అఘోరా పూజలు చేసినా దేవుడు మా దిక్కే!
- ఎల్‌నినో వచ్చినా రాష్ట్రంలో ఎల్లంపల్లి నిండింది
- సమస్య లేకుండా దేవుడు వానలు కురిపించాడు
- డబుల్ బెడ్రూమ్ ఇస్తామంటూ ఊరించారు.. కానీ ఇవ్వలేదు
- మేం ఇప్పుడు కోట్ల విలువజేసే భూముల్లో ఇళ్లు కడుతున్నాం
- ఆందోళన చెందొద్దు.. 22ఏ సమస్యలను పరిష్కరిస్తాం
- కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన
- పేదల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్న సీఎం
- పదేళ్ల బీఆర్ఎస్.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేయండి
- రాష్ట్రం ఎండిపోవాలని కొందరు కుట్రలు చేశారు
- వారు చేసిన క్షుద్రపూజలు తిరగబడతాయి
- ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్



హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):

గతంలో ఉన్న పథకాలకు అదనంగా సంక్షేమాన్ని అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. హైదరాబాద్ నగరంలోని కేపీహెచ్‌బీ కాలనీలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పేదల రుణం తీర్చుకునేందుకు అవకాశం వచ్చిందని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నేతలపై రేవంత్ రెడ్డి పలు విమర్శలు గుప్పించారు. రాష్ట్రం ఎండిపోవాలని కుట్రలు చేశారని మండిపడ్డారు. ''ఎల్‌నినో వచ్చింది.. మొత్తం ఎక్కడికక్కడ ఎండిపోతుందన్నారు. కానీ, ఎల్‌నినో వచ్చిన సమయంలోనే ఎల్లంపల్లి నిండింది. హైదరాబాద్‌కి తాగునీటి సమస్య మిగతా 2లో..





# అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి కూడా

- వారే లేకుంటే అమరావతే లేదన్నది సత్యం
- రైతులను భాగస్వాములను చేసేందుకే ల్యాండ్ పూలింగ్
- గ్రాఫిక్స్ అన్నవారికి చెంపపెట్టులా నిర్మాణాలు
- సైబరాబాద్ స్ఫూర్తితో అమరవాతి నిర్మాణానికి అడుగు
- అమరావతి నిర్మాణం రాష్ట్ర భవిష్యత్‌కు ప్రతీక
- స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు
- రాజధాని నిర్మాణంలో మరో కీలక ఘట్టం
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు ప్రారంభించిన సిఎం

అమరావతి, (వార్త వేదిక సూర్య):

అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారు ముందుకు రాకుంటే ఇవాళ రాజధాని నిర్మాణాన్ని ఊహించలేమని అన్నారు. గత ప్రభుత్వం వారిని కేసులతో అనేక ఇబ్బందులకు గురిచేసినా, రాజధాని కోసం త్యాగాలకు వెరవలేదని అన్నారు. రాజధాని అమరావతిని కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ‘3ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానించే స్టీల్ బ్రిడ్జీల ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద శిలాఫలకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హాజరైన రైతులు, స్థానికులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత ఏమవుతుందో తెలియని స్థితిలో అందరం ఉన్నామని, రాజధాని ఎక్కడ నిర్మించాలో అర్థం కాని పరిస్థితి అన్నారు. శివరామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. మెజారిటీ ప్రజలు అమరావతినే సూచించారు. రాజధాని లేకపోతే మనం ఏవి చేయలేమని గ్రహించి నిర్మాణానికి సంకల్పించా.. కేవలం ఓ 50 ఎకరాల్లో భవనాలు నిర్మించవచ్చని, అయితే భవిష్యత్ ఏం కావాలన్న ప్రశ్న ఉదయించడంతో అమరావతి నిర్మాణానికి పూనుకున్నామని అన్నారు. అయితే ఇందుకోసం భూములు కావాలి కదా? మహానగరంగా ఎలా చేయాలని ఆలోచిస్తే.. ల్యాండ్‌పూలింగ్ కాన్సెప్ట్ వచ్చింది. రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేస్తే బాగుంటుందని ఆలోచించా. ఒక్కమాట చెప్పగానే.. నన్ను నమ్మి భూములిచ్చేందుకు మిగతా 2లో..

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

- అక్రమాలపై నిలదీస్తే కేసులతో జైళ్లకు పంపుతున్నారు
- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టే ఇందుకు నిదర్శనం
- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం



కర్నూలు, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో అమలువుతున్న 'రెడ్ బుక్ రాజ్యాంగం'పై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్, జైలుకు పంపిన తీరు రాష్ట్రంలో బాధితులే నిందితులుగా మారుతున్న దారుణ పరిస్థితికి అద్దం పడుతోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ అన్యాయాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ, చివరకు ఎమ్మెల్యేల ఇళ్లను కూడా ధ్వంసం చేసి అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు డైరెక్షన్‌లోనే ఈ కుట్రల పాలన సాగుతోందని జగన్ విమర్శించారు. రాత్రి 2:45 గంటల సమయంలో వందల మంది పోలీసులు దొంగల్లా, బందిపోటు ముఠాలా వచ్చి ఎమ్మెల్యే విరూపాక్షి ఇంటి డోర్లు, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి ఆయనను అపహరించుకుపోయారని ఆరోపించారు. పగటిపూట నోటీసులు ఇస్తే రాని ఉగ్రవాదా ఆయన అని ప్రశ్నించారు. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై మడు అక్రమ కేసులు పెట్టడమే కాకుండా ఆయన కుమారుడు, తమ్ముడు, తమ్ముడి కుమారుడిని కూడా ఈ కేసుల్లో ఇరికించారని మండిపడ్డారు. ఆగష్టు 1న సంగాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త గిరిపై దాడి జరుగుతుంటే, ఆయన రక్షణ కోసం ఎమ్మెల్యే విరూపాక్షి మానవత్వంతో అక్కడికి వెళ్లడమే నేరమన్నట్లు పోలీసులు వ్యవహరించారని మిగతా 2లో..




# రాష్ట్రంలోని బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబన

- 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు'
- 119 నియోజకవర్గాల్లో 1.19 లక్షల ఆటోమేటిక్ కుట్టు మిషన్లు
- ఆగస్టు 15నుంచి సెప్టెంబర్ 15వరకు దరఖాస్తులు
- 100 శాతం సబ్సిడీపై ఒక్కో మిషన్‌కు రూ.12 వేలు
- 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని ప్రాంభించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- పాల్గొన్న పలు నియోజకవర్గాల ఎంఎల్ఏలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1.19 లక్షల ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీపై అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12 వేలు కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం పూర్తిగా సబ్సిడీపై అందజేస్తుందని చెప్పారు. కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ మహిళలకు ఇంటి నుంచే ఆదాయం పొందే అవకాశం కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అత్యంత పేద మహిళలతో పాటు కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తామని, కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా అందిస్తామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు తదితర కార్యక్రమాల ద్వారా ఇప్పటికే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించి నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. ఇటీవల బలహీన వర్గాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి బీసీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, కులగణన అనంతరం తదుపరి చర్యలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు మాట్లాడుతూ బీసీ మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో బీసీల జనాభా గణనీయంగా ఉన్న నేపథ్యంలో వారికి సామాజిక న్యాయం అందించేందుకు మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 86 శుక్రవారం 14 ఆగస్టు, 2026

## త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి బొగ్గు ధరలను పెంచలేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా సిమెంట్, స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన ధరల విషయంలోనూ పెరుగుదలను నియంత్రించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మినరల్స్ అంశంలో రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయబోదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పన్నులు, సెస్‌ల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకోదని తెలిపారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులు, అధికారాలను గౌరవిస్తూనే ఖనిజ రంగ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. దేశంలో మినరల్స్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

## మైనార్టీ రిజర్వేషన్లు కాంగ్రెస్‌తోనే..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆరఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్‘1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆరఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్‘1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆరఎస్ హయాంలో గ్రూప్‘1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్‘1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్‘1 రద్దు చేయాలని బీఆరఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం‘అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్‘1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్‘1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తాను అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. సర్ పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. ’గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి’ అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# గత పథకాలకు తోడు రెట్టింపు సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా దేవుడే వానలు కురిపించాడు. కొంతమంది మాత్రం కర్ణాటక, తమిళనాడు పోయి ‘కరువు రావాలె.. జనాలు చచ్చిపోవాలే.. ఈ ప్రభుత్వం బద్నాం కావాలి’ అని అఘోరా పూజలు చేశారు. అట్లాంటి దుర్మార్గులు ఎంత ఘోరంగా అఘోరా పూజలు చేసినా దేవుడు వాళ్ల దిక్కు లేడు. దేవుడు మన దిక్కే ఉన్నాడు. ఎందుకంటే మన సంకల్పం మంచిది’’ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తాను గొప్ప తెలివి కల వాడినని, పెద్ద పెద్ద చదువులు చదువుకున్నానని చెప్పనని, కానీ, పది మందికి మేలు చేయాలన్న ఆలోచన తనకు ఉందని చెప్పారు. తనను దేవుడు కాపాడడానికి అది ఒక్కటీ చాలునని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి మంత్రులు పొంగులేటి శ్రీనివ్‌సరెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి గురువారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ‘‘అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని చందంగా కేసీఆర్ పరిస్థితి ఉంది. ‘‘పదేళ్లు అధికారంలో ఉండి పక్క రాష్ట్రాలకు పోయి చేతబడి చేస్తారా? ఆ చేతబడి తిరగబడితే ఏమైతదో తెలుసు. బుద్ధి సక్కగా లేకపోతే చేతబడి కూడా తిరగబడతది. ఫార్మ్ హౌస్‌లో నుంచి బయటికి వెళ్లకుండా అయితది.తిరగబడి మిమ్మల్నే అష్ట దిగ్బంధం చేస్తది’’ అని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రిని టీవీలో తప్ప ఎప్పుడైనా నేరుగా చూశారా అని ప్రశ్నించారు. తాను మీ మధ్యనే తిరుగుతున్నానని చెప్పారు. మంచి మనసుతో మంచి ఆలోచనతో వచ్చానని, అభివృద్ధిలో తనకు రాజకీయాలు లేవని తెలిపారు. అందరూ సహకరిస్తే అద్భుతమైన తెలంగాణ, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఒడిదుడుకులను అధిగమించి.. ఆర్థికంగా నిలదొక్కుకొని.. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి తనకు శక్తిని, ఆశీర్వాదాన్ని ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, మిత్తి కడుతూనే ఇన్ని మంచి పనులు చేస్తున్నానని తెలిపారు. ‘‘వయసు, ఓపిక ఉంది. మీ కోసం పని చేయాలన్న సంకల్పం ఉంది. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి రోజుకు 12-18 గంటలు పనిచేసే శక్తి దేవుడు ఇచ్చాడు. గతంలో ఉన్న పథకాలు కొనసాగిస్తూ అదనంగా సంక్షేమాన్ని అందిస్తున్నాం’’ అని వివరించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500లకు సిలిండర్, 70 వేల ఉద్యోగాలు.. దీపం పథకం కింద 400 రూపాయలకు స్టవ్ సిలిండర్ తదితర పథకాలను వివరించారు. స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీ అంటూ గత ప్రభుత్వం గుండు సున్నా పెట్టిందని, తాము రూ.65 వేల కోట్లకు బ్యాంకు లింకేజీ ఇచ్చి రూ.2500 కోట్లు మీ తరపున బ్యాంకు వడ్డీ చెల్లించామని తెలిపారు. కానీ, కొంతమంది సోషల్ మీడియాలో అబద్ధాల సంఘాలు పెట్టుకొని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

### విలువైన భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు

ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు, కాలనీలు కాంగ్రెస్ ఇచ్చిందని, ఇయ్యాల ఆ సంప్రదాయమే దెబ్బతిన్నదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ‘‘‘అహ నా పెళ్లంట’ సినిమాలో కోట శ్రీనివాసరావు పైన కోడిని కట్టి కింద ఉత్తన్నం తిన్నట్టు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ పేదోళ్లం దరికి ఊరిచ్చి ఊరిచ్చి చెప్పారు. ఇందిరమ్మ ఇల్లంటే డబ్బా ఇల్లన్నారు. అవి వద్దే వద్దు అన్నారు. మేం డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తానని చెప్పారు. ఎంత మందికి ఇచ్చారు? ఎవరికన్నా వచ్చినాయా?’’ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి సభికులను అడిగారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కొల్లూరు, మేడ్చల్ అవతల కడితే పోయేది ఎన్నడు.. ఉండేది ఎన్నడు.. వాపస్ వచ్చేది ఎన్నడని ప్రశ్నించారు. పనులు చేసుకొని పోయే సరికి మధ్య రాత్రి అయితదని, పిల్లలు పండుకొంటారని విమర్శించారు. ‘‘ఇయ్యాల మా శ్రీనివాస్‌రెడ్డి ఆలోచన చేసిండు. నాతోని పంచాయితీ పెట్టుకున్నాడు. ఇది చాలా విలువైన భూమి అని, ఇలా అయితే ఎలా అంటే.. మనం మాట ఇచ్చినం.. లక్ష ఇళ్లు కట్టాల్సిందేనని పట్టుబట్టారు. కూకట్‌పల్లిలో పాన్ డబ్బా అంతా జగ కావాలంటే 20 లక్షలు కావాలి. అట్లాంటిది.. 11 ఎకరాల భూమిని ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇయ్యాల్సిందేనని పట్టుబట్టాడు. ఇక్కడ పని చేసేటోళ్లకి ఇక్కడే ఇవ్వాలని, ఎక్కడ ఉండేటోళ్లకి అక్కడే ఇళ్లు కట్టాలని స్పష్టం చేశాడు. ఒక మంచి సంకల్పంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అద్భుతమైన కార్యక్రమం తీసుకున్నాడు’’ అంటూ ఆయన్ను, హౌసింగ్ శాఖ అధికారులను సీఎం అభినందించారు. మీకు ఇల్లు వచ్చిందంటే భూమికి అణాపైసా చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి అయ్యే ఖర్చులో ప్రభుత్వం 5లక్షలు ఇస్తుందని, మిగతా ఐదారు లక్షలు లబ్ధిదారులు ఇస్తారని, రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా రద్దు చేయలని ఆదేశాలిచ్చానని తెలిపారు.

### 22ఏలో పెడితే ఒక్క ఇంచు పోదు

‘‘మీరు కొనుక్కున్న భూమి ఏదైనా కారణంతో 22ఏలో పడి ఉంటే ఒక్క ఇంచు కూడా ఏడికీ పోదు. నేను మీకు జమానత్ ఇస్తున్నా. అధికారులతో మాట్లాడి మీ భూమి మీరు రిజిస్ట్రేషన్లు చేసుకునేలా అన్ని ఆదేశాలు ఇస్తా’’ అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక సర్వే నంబర్లో 500 ఎకరాలుంటే.. కోర్టు ఆదేశాలు ఇస్తే.. ఆ సర్వే నంబర్ మొత్తాన్ని నిషేధిత జాబితా (22ఏ)లో పెడుతున్నారని చెప్పారు. అందుకే ఆయా భూములకు బై నంబర్లు ఇస్తామని, కేసు, కోర్టు ఆదేశాలు ఉన్న విస్తీర్ణాన్నే పక్కన పెడతామని, మిగతా భూముల్లో రిజిస్ట్రేషన్లు అయ్యేలా చూస్తామని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని భరోసానిచ్చారు.

### కూకట్‌పల్లిని ప్రత్యేకంగా చూడాలని సీఎం ఆదేశాలు

ఆనాడు కొడంగల్‌లో ఓడితే తనని మల్కాజిగిరి ఎంపీగా గెలిచేందుకు కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు సంపూర్ణంగా అండగా నిలబడ్డారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ‘‘ఇప్పుడు సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నా. వాళ్ల రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది. మీకు ఏమి కావాలన్నా కూకట్‌పల్లి ప్రజలు పనులు చేయించుకోండి. మా మంత్రులందరికీ వేదిక మీద నుంచే ఆదేశాలిస్తున్నా. కూకట్‌పల్లిని ప్రత్యేకంగా చూడాలి’’ అని వ్యాఖ్యానించారు.

## బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబన

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు ఏర్పాట్లు

ఈ నెల 14న సాయంత్రం 4 గంటలకు హెచ్ఎండీఏ మైదానాల ఎదురుగా మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్, సచివాలయానికి డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంగా పేర్లు మార్చిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

### ద్వేషపూరిత ప్రసంగాలపై సమగ్ర అధ్యయనం

ఇదిలా ఉండగా, తెలంగాణలో ద్వేషపూరిత ప్రసంగాలను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన హేట్ స్పీచ్ సెలెక్ట్ కమిటీ రెండో సమావేశం మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, మాణిక్‌రావు, అక్బర్ బిన్ అబ్దుల్లా బలాల, శాసనసభ కార్యదర్శి తిరుపతి, హోంశాఖ, న్యాయశాఖ కార్యదర్శులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భావప్రకటన స్వేచ్ఛకు ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రాధాన్యత ఉందని, అదే సమయంలో ఒకరి స్వేచ్ఛ మరొకరి గౌరవం, భద్రత, సామాజిక సామరస్యానికి భంగం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష, వర్గం వంటి అంశాల ఆధారంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### గ్రూప్-1 ఎంపికైన వారికి మంత్రి అభినందనలు

బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన **‘మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్’**లో మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లోకి అడుగుపెడుతున్న వారు ఇక కేవలం ఉద్యోగులుగా కాకుండా తెలంగాణ భవిష్యత్తును నిర్మించే ప్రజాసేవకులుగా బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలకు చెందిన యువతకు గ్రూప్-1లో ఎంపికైన వారు ఆదర్శంగా నిలవాలని, తమకు లభించిన అవకాశాన్ని వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి వినియోగించాలని మంత్రి కోరారు. మైనారిటీ సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధికి సంబంధించి కొత్త విధానాల రూపకల్పనలో వారి సూచనలు, సలహాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెప్పారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, గృహ నిర్మాణ సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూడాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీ, నిబద్ధత, ప్రజాసేవ అనే మూడు సూత్రాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్, కాలేరు వెంకటేష్, వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయాదేవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి కూడా

(మొదటి పేజీ తరువాయి)

అన్నదాతలు ముందుకొచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చిన 58 రోజుల్లోనే రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. 33వేల ఎకరాలు ఇచ్చేందుకు.. 29వేల మంది రైతులు ముందుకొచ్చారు. అమరావతి రైతాం గానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని నాటి సంగతులను సీఎం చంద్రబాబు వివరించారు. సింగపూర్ మోడల్‌తో అమరావతిని నిర్మిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తనపై ఉన్న నమ్మకంతో ఆ ప్రభుత్వం ఉచితంగా ప్లాన్ ఇచ్చారన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుతో అమరావతికి కనెక్టివిటీ పెరగనుందని పేర్కొన్నారు. రాజధాని లేకపోతే మనం ఏవి చేయలేమని గ్రహించా నని తెలి పారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావ తి రైతులకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. రైతులు లేకపోతే రాజధాని లేదని చెప్పుకొచ్చారు. ఆనాడు అమెరికాలో పర్యటించి.. సైబరాబాద్ రూప కల్పన చేశామని ప్రస్తావించారు. రూపాయి తీసుకో కుండా అమరావతి కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ రూపొందించిందని సీఎం చంద్రబాబు కొనియాడా రు. ఏపీకి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. అమరావ తి రైతుల త్యాగమే కాదని.. స్ఫూర్తి కూడా చాలా గొప్పదని ప్రశంసించారు. నాడు రాజధాని ఎక్కడ కట్టాలనే సందిగ్ధత ఉండేదని తెలిపారు. శివరామ కృష్ణ ఆధ్వర్యంలో ఇందుకోసం ఓ కమిటీ వేశారని ప్రస్తావించారు. రాజధానిగా అమరావతినే మెజార్టీ ప్రజలు కోరుకున్నారని ప్రస్తావించారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతి నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. ఆనాడు సైబరాబాద్‌ను నిర్మించామని చెప్పారు. హైదరాబాద్ ఆదాయం పెరగడానికి తాను చేసిన అభివృద్ధే కారణమని పేర్కొన్నారు. ప్రజల నిర్ణయం మేరకే రాజధాని అమరావతిని ఎంపిక చేశామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆనాడు హైటెక్‌సిటీ నిర్మిస్తే కొంతమంది ఎగతాళి చేశారని అన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని వెల్లడించారు. హైటెక్‌సిటీ నిర్మాణం దశలోనూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నామని చెప్పారు. విమర్శలు పట్టించుకోకుండా సైబరాబాద్ నిర్మాణంపై దృష్టి పెట్టామని తెలిపారు. ఇప్పుడు హైదరాబాద్ ఎదుగుదల చూసి గర్వపడుతున్నామని అన్నారు. రాజధాని లేకపోతే మనం ఏవి చేయలేమని గ్రహించానని చెప్పారు. హైదరాబాద్‌ను మించిన మహానగరాన్ని నిర్మించాలని తాము సంకల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రలుఉ పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, తాడికొండ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణ పాల్గొన్నారు.

### రాజధాని నిర్మాణంలో మరో కీలక ఘట్టం

అమరావతి రాజధాని నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాజధానిలో నిర్మాణం పూర్తయిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. గురువారం నూతన భవన సముదాయాన్ని సీఎం చేతుల మీదుగా సాధారణ పరిపాలన శాఖ జీఏడీకి సీఆర్డీఏ అప్పగించింది. రాయపూడి వద్ద 12 టవర్లుగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవన సముదాయాన్ని నిర్మించారు. ఒక్కొక్కటి 3,500 చదరపు అడుగుల వైశాల్యంతో 288 ఫ్లాట్లను సీఆర్డీఏ నిర్మించింది. అత్యాధునిక వసతులతో భవనాలను నిర్మించిన సీఆర్డీఏ.. టవర్స్ మధ్య ప్రత్యేక లాన్స్‌ను పెంచింది. అధునాతనంగా నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఫ్లాట్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్లతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఇక, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాల అప్పగింత అనంతరం వాటి నిర్వహణ బాధ్యతలను సాధారణ పరిపాలన శాఖ చూసుకోనుంది. అనంతరం ప్రభుత్వం నిర్ణయించే విధానానికి అనుగుణంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేటాయింపు ప్రక్రియ చేపట్టే అవకాశం ఉంది.

## రాయదుర్గం భూవేలం ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. ’ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నావు’ అంటూ ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్‌బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్‌లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని.. న్యాయ వ్యవస్థ అంటే గౌరవం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని.. భూమి ఎవరిదో తేల్చకుండా వేలం వేయడం ఎందుకన్నారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని అడిగారు. రూ.2,000 కోట్ల విలువైన హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని..’ ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము’ అన్న హామీ ఏమైందని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా అని అన్నారు. భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా ఆస్తి సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్ గుర్తుచేశారు.

## పిల్లల ఆరోగ్యంతో ఆటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం గట్టి హెచ్చరిక చేసింది. ’విరు చేయలేకపోతే మేమే చేస్తాం’ అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈఎంఎ) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్‌ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫఎసఎ సఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవ చ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫఎసఎసఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడు తుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)

జగన్ తెలిపారు. స్థానిక ఎస్సై, సీఐలకు ఫోన్ చేసినా పోలీసులు కాపాడక పోవడంతో నే ఎమ్మెల్యే స్వయంగా వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఆ తర్వాత నెమకల్లు వద్ద ఎమ్మెల్యేపై దాడి చేసి, ఆయన తమ్ముడి చెయ్యి విరగ్గొట్టా రని వెల్లడించారు. ఈ నేరాన్ని కప్పిపుచ్చుకో వడానికి ఒక టీడీపీ కార్యకర్త తన భార్య బట్టలు తానే చించి, ఆ నెపం ఎమ్మెల్యేపై నెట్టి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి సంబ ంధించిన వీడియోలు కూడా బయటకు వచ్చాయని, సదరు మహిళతో తప్పుడు మాటలు చెప్పిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని, ఈ అక్రమాలపై ప్రజాస్వామ్యవాదులంతా ఆలో చించాలని జగన్ పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

హైదరాబాద్ ఆగస్టు 13 ( వార్తా వేదిక సూర్య):

ఈ నెల 16న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలో చేపట్టనున్న పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం సమీపంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో చేపడుతున్న పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి సంబంధించిన పైలాన్ తుది పనులతో పాటు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి మంత్రి పరిశీలించారు. పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులను, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్ మంత్రికి వివరించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సీతక్క ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించిన మంత్రి భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్ తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క–సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గతంలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుని గట్టమ్మ దేవాలయం సమీపంలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రహదారి పనులకు సంబంధించిన పైలాన్‌ను ఆవిష్కరిస్తారని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రహదారి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభిస్తారని మంత్రి సీతక్క తెలిపారు.



# రంగారెడ్డి

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య)



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని బిఆర్ఎస్ నాయకులు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. గురువారం అంబానగర్ కట్ట ప్రాంతంలోని బెథానియా చర్చి సమీపం వద్ద డ్రైనేజీ లైన్ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోవడంతో వెంటనే ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ అక్కడికి చేరుకుని దినిపై అధికారులు వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా నిరంతరం అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. డ్రైనేజీ లైన్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కొండా కిషోర్, గబ్బెట రాజు, చింతకింది మల్లేష్ తదితరులున్నారు.

## ఎల్.రమణ ను కలిసిన పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య)



మాజీ మంత్రి, బీసీ సంక్షేమ ఉద్యమ నేత ఎల్. రమణ ను గురువారం బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజకీయ రంగంలో మరింతగా ఎదగాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎల్. రమణ ప్రోత్సహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ప్రజా సేవతో పాటు రాజకీయంగా మంచి గుర్తింపు సాధించాలని, నిబద్ధతతో ముందుకు సాగాలని ఎల్. రమణ ఇచ్చిన సూచనలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు, చింతకింది మల్లేష్, గబ్బెట రాజు, కొండ కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద డిగ్రీ కళాశాల వద్ద డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య)



సీతాఫలమండి--మెట్టుగూడ మధ్యలోని వివేకానంద డిగ్రీ కళాశాల సమీపంలో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించి ఆమె గురువారం జలమండలి అధికారులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. డ్రైనేజీ ఓవర్‌ఫ్లోకు గల కారణాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని పనులను ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు సూచించారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్.. చిన్ననాటి నుంచే దేశభక్తి విత్తనాలు నాటాలి!

### : బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి

రాజేంద్రనగర్, 13 ఆగస్టు ( వార్త వేదిక సూర్య ) :



నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ అని, చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పెం పొందించాలని సీని యర్ బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి అన్నారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా నలందనగర్, ఉప్పరపల్లి వీధుల్లో కిడ్జీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి తిరంగా యాత్ర నిర్వ హించారు. చిన్నారులు జాతీయ జెండాలను చేతబట్టి 'భారతమాతకు జై' అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరి రెడ్డి మాట్లాడుతూ... దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను పిల్లలకు తెలియజేయడం తల్లిదండ్రులు, ఉపా ధ్యాయుల బాధ్యత అన్నారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశం పట్ల బాధ్యత చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సరోజ, లక్ష్మి, శారద, స్పందన, నాగదుర్గ, పద్మ, లావణ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు భద్రత టీయూడబ్ల్యూజే (ఐజేయు)తోనే సాధ్యం !



- జిల్లా అధ్యక్షుడు యాదగిరి ని అభినందించిన రాష్ట్ర అధ్యక్షుడు -నియోజకవర్గం కమిటీల ఏర్పాటుపై హర్షం
- త్వరలో ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 13:

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ( టీయూడబ్ల్యుజే- ఐజేయు) ద్వారానే జర్నలిస్టుల కు భద్రత సాధ్యమని రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తో ఇప్పటికే అనేక దఫాలుగా చర్చలు జరిగాయని, త్వరలో

హెల్త్ కార్డు లు వస్తాయని తెలిపారు. సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ, పటాన్ చేరు నియోజకవర్గం నూతన కమిటీలు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. గజమాలతో , శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా మహాసభను క్రమశిక్షణతో భారీ ఎత్తున నిర్వహించినందుకు జిల్లా కమిటీని అభినందించారు. రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు బండారు యాదగిరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా పటాన్చెరు నియోజకవర్గ కమిటీ ఏర్పాటుపై హర్షం వెలిబుచ్చారు.

**టి యు డబ్ల్యు జె-ఐ జే యు**

మొక్కుబడి యూనియన్ కాదు అని, 70 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సంఘం అని పేర్కొన్నారు. జర్నలిస్టుల కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక సంఘం అని చెప్పారు. అక్రిడేషన్ కార్డులు ఇప్పటికే చాలా మందికి వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలో వస్తాయని చెప్పారు. అంతే కాకుండా అర్హులైన వారికి ఇంటి స్థలాలకు సంబంధించి త్వరలో ప్రభుత్వం ఒక పాలసీని తెస్తుందని తద్వారా అందరికీ ఇట్టి స్థలాలు వస్తాయని వివరించారు. పాత్రికేయులలో వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లా మహాసభను అందరి సహకారంతో నిర్వహించినట్లు చెప్పారు. ప్రతి ఒక్క రిపోర్టర్ కూడా తమ సొంత ఫంక్షన్ లాగా భావించి జిల్లా మహాసభకు తరలివచ్చారని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల సంక్షేమానికి పకడ్బందీ ప్రణాళికతో పనిచేస్తామని చెప్పారు. పటాన్చెరు మాదిరిగానే జిల్లాలో ని మిగతా ప్రాంతాల్లో కూడా త్వరలో కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతను సాధించడం ద్వారా హక్కులను పొందడమే తమ ముందున్న కర్తవ్యం అని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్ సూచనలు సలహాలతో జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి



అనిల్ కుమార్ మాట్లాడుతూ సంఘం తలపెట్టిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని సూచించారు. సమన్వయం చేసుకోవడం ద్వారా సంఘం కార్యక్రమాలకు ఎక్కువ మంది హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర నాయకుడు బాసిత్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రతి విషయంలో టియుడబ్ల్యుజేఐజేయు అండగా నిలిచిందని అన్నారు. సంఘం పిలుపును పూచే తప్పకుండా పాటిస్తామని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలను సమిష్టిగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్ మాట్లాడుతూ యూనియన్ కార్యక్రమాల వల్ల ప్రతి జర్నలిస్టుకు ఉత్సాహం కలుగుతోందని చెప్పారు. చిన్న మధ్య తరహా పత్రికల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు కూడా పోరాట పటిమ ను సాధించాలంటే టీయూడబ్ల్యూజేఐజేయు చరిత్ర తెలుసుకుంటే సరిపోతుందన్నారు. అందరి సంక్షేమమే లక్ష్యంగా టియుడబ్ల్యూజే పని చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గం అధ్యక్షుడు పత్తి నరసింహ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు గర్వపడే విధంగా పటాన్చెరు నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా పాలువురు జర్నలిస్టులు

జిల్లా అధ్యక్షుడు యాదగిరికి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు.

జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్,జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,

, జిల్లా నాయకులు భూపాల్ రెడ్డి, హిమాయత్, పటాన్చెరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య స్ఫూర్తితో ఘనంగా తిరంగా యాత్ర





## శివరాంపల్లి నుంచి ప్రజాభవన్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :

భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, డివిజన్ తిరంగా యాత్ర కన్వీనర్ సదాల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన శివరాంపల్లి పిల్లర్ నంబర్ 294 చౌరస్తా నుంచి ప్రజాభవన్ వరకు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్కొండ ఇన్‌చార్జి వై. శ్రీధర్ హాజరయ్యారు.

సుశీ మందిర్ స్కూల్, గాయత్రి కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని జాతీయ జెండాలతో దేశభక్తిని చాటారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడమే తిరంగా యాత్ర లక్ష్యమని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి స్వర్ణలత రెడ్డి, కోరని సదానంద్, హరికిషన్ , సోల్కర్ రెడ్డి, బాబురావు, పి. వాసు, బాలకృష్ణ, నర్సింగరావు, రాహుల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పి. రవీందర్, పవన్, పి. సురేందర్, సరిత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, యాత్ర కో-కన్వీనర్ విజయ్ యాదవ్, సదాల శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, సుధాకర్ రెడ్డి, తిరుమలేష్, గణేష్, నారోతం రెడ్డి, రమాకాంత్, మురళి, మహేష్ ముదిరాజ్, రాజారెడ్డి, పి. నరేందర్, భూపాల్ ముదిరాజ్ తదితరులతో పాటు సుషీ మందిర్ స్కూల్ మరియు గాయత్రీ కాలేజీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతం.. ఎస్టీ రిజర్వేషన్లు 12 శాతానికి పెంచాలి

### - ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్‌కు సీనియర్ దళిత నాయకుల వినతి

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :

చేవెళ్ల ప్రజాగర్జన సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ దళిత నాయకులు ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. 2023 ఆగస్టు 26న చేవెళ్లలో నిర్వహించిన ప్రజాగర్జన సభలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి అభివృద్ధికి సంబంధించి పలు కీలక హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని నాయకులు తెలిపారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి, ఎస్టీ రిజర్వేషన్లను 12 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యువతకు విద్య, ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిక్లరేషన్‌లోని మిగిలిన హామీలను కూడా దశలవారీగా అమలు చేయాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, హామీల అమలుకు ఎమ్మెల్యే తన వంతు కృషి చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ దళిత నాయకులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ 18వ వార్డులో రూ.80 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :



మున్సిపాలిటీ 18వ వార్డులో రూ.80 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కీర్తి అపార్ట్‌మెంట్ సమీపంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపల్ పాలకవర్గం ప్రధాన లక్ష్యమన్నారు. వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు సంతోషిబాయి చందూలాల్, బచ్చలి నరేష్, మురళీమోహన్ (అప్పి), మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్ సుజీవన్, ముబారక్ అలీ ఖాన్, తంగడపల్లి శంకర్, కత్తి చంద్రశేఖర అప్ప, భూషన్, మేకల వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి, మహబూబ్, రోమియో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్పలో వీధి దీపాల సమస్యకు పరిష్కారం

### - ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదేశాలతో రంగంలోకి జీహెచ్ఎంసీ అధికారులు

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :



రాజీవ్ గృహకల్ప ఫేజ్--1లోని 1వ బ్లాక్ నుంచి 34వ బ్లాక్ వరకు పలుచోట్ల వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టారు. వీధి దీపాలు తిరిగి వెలుగులోకి రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జి. తిరుపతి గౌడ్, శరణమ్మ ముదిరాజ్, బండారి యాదగిరి, శ్రీనివాస్ నాయక్, ఎం.డి. రఫీక్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

- సమస్యల పరిష్కారం కోరుతూ మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :

పాఠశాలలు, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారీ ఆందోళనలో భాగంగా టీఎస్‌యూటీఎఫ్ రాజేంద్రనగర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. గోపాల్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలే ఉపాధ్యాయుల సమస్యలని, వాటి పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు, నిరసనలు



కొనసాగిస్తామని తెలిపారు. ఈ నెల 21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్‌లో జరిగే శాసనసభ సమావేశాల సమయంలో అసెంబ్లీ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య పోరాటాల సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించే వరకు టీఎస్‌యూటీఎఫ్ ఐక్య పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బి. యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఏ. మహేశ్వర్, జిల్లా కమిటీ ప్రతినిధి జె. శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు సదత్ అలీ, జి. నందన, ఖాలీద్, కృష్ణయ్య, యాదిలాల్, కిరణ్, ఉమా మాలతి, శిరీష, అయేషా, ఎం. శ్రీనివాస్, గోపాలకృష్ణ, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 86
శుక్రవారం 14 ఆగష్టు 2026



## తార్నాక సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

**బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్**

సికింద్రాబాద్, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య)

తార్నాక సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. గురువారం తార్నాక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆమె చొరవ తీసుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఆమె ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించి, వాటిపై తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలపై అధికారులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో సరైన పరిశీలన జరిపి వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని మురారి స్మితా కోటేష్ గౌడ్ తెలిపారు.

## వర్షాలు కురువాలని ప్రత్యేక పూజలు

గట్టుప్పల.ఆగస్టు13.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లోని శివాలయ దేవస్థానంలో వర్షాలు కురువాలని శివునికి జలాభిషేకం నిర్వహించారు.సర్పంచ్ నామని జగన్నాథం ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు రైతులు గ్రామస్తులు పాల్గొని శివునికి జలభిషేకం చేసి ప్రధాన అర్చకులు వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని కోరుకున్నారు. దేవస్థాన అధ్యక్షుడు గంజి కృష్ణయ్య. ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య దేవస్థాన కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న 10,814 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

**నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కదం తొక్కిన వేలాది మంది విద్యార్థులు**

**బకాయిలు విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను రోడ్లపై తిరగనివ్వం**

**ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు**

నల్గొండ బ్యూరో, ఆగస్టు 13 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమకు రావాల్సిన స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని నినదించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌పై ఆధారపడి ఉన్నాయని అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉంచడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించకపోతే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లించేందుకు నిధులు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇతర ప్రచార కార్యక్రమాలు, ఎన్నికల సందర్భంగా భారీ మొత్తంలో పత్రికలు, టెలివిజన్‌లో ప్రకటనలు ఇవ్వడానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని నాగరాజు ప్రశ్నించారు. విద్యార్థుల చదువులకు నిధులు లేవని చెప్పడం ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టంగా తెలియజేస్తోందని విమర్శించారు. "విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై తిరగనివ్వం. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని టి. నాగరాజు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఎస్.ఎఫ్.ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సైదా నాయక్, బుడిగ వెంకటేష్ కోరే రమేష్, రవీందర్ , కిరణ్, జగన్, ప్రణీత్ ,అదిల్ నవదీప్ ,ఝాన్సీ, లోహి వర్షిత్, సాయి, హరీష్, చంటి, జయరాం, పరమేష్, వేణు చారి, మహేష్ పాల్గొన్నారు.

# గీతన్నలు పోరాటాలకు సిద్ధం కావాలి

**- ఆగస్టు 2 నుండి 18 వరకు గీతన్నల చైతన్య యాత్ర**

**- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ**



సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ఆగస్టు 13:

కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు రమణ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర కు ఘన స్వాగతం పలకడం జరిగింది. పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం నాలుగో తరగతి ఉద్యోగుల భవనంలో ఆశన్న గౌడ్అధ్యక్షతన సభనిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ , గౌడ సంక్షేమానికి కల్లుగీత కార్మికుల ఉపాధికి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని, గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని.అన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు. మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 30 వేల మంది ఉండగా కేవలం 30 వేల మందికే ఇచ్చారని అన్నారు. వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. నందనములోని నీరా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమాని కి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని వారు డిమాండ్ చేశారు. ఈ యాత్ర బృందం కు గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్. డాక్టర్ విజయకుమార్ గౌడ్. బీసీ సంఘం నాయకులు దుర్గా గౌడ్. గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్. మధు గౌడ్. మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్. మల్ల గౌడ్. కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా యువ నాయకులు వినయ్ గౌడ్. తదితరులు కలిసి సంఘీభావం మద్దతు పలికారు.ఈకార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ , బూడిద గోపి, సంఘం సీనియర్ నాయకులు భీమగోని చంద్రయ్య, కుర్ర ఉప్పలయ్య, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్. సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ జిల్లా నాయకులు వెంకటేశం గౌడ్ యాదగౌడ్ రామా గౌడ్. రవి గౌడ్ ప్రవీణ్ గౌడ్ ప్రభు గౌడ్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ రవి గౌడ్. మెదక్ ప్రధాన కార్యదర్శి లచ్చ గౌడతదితరులు పాల్గొన్నారు.బస్సు యాత్ర కార్యక్రమానికి,సి పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింలు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్. హాజరయ్యి మద్దతు ప్రకటించారు.

# కూకట్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**గల్లి నుంచి ఢిల్లీకి పంపించిన ఘనత కూకట్ పల్లి దే**

**కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచన**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు , స్థానిక ఎమ్మెల్యే, అధికారులు**

కూకట్ పల్లి, ఆగస్టు 13 (వార్త వేదిక సూర్య) :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి వసంత నగర్ డివిజన్ లో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికారులు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం నిరుపేదలకు గృహ సముదాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండున్నర సంవత్సరాల కాలంలో దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు, సన్నబియ్యము, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు సిలిండర్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని అన్నారు. కోట్లాది విలువైన ప్రభుత్వ భూమిని పేదలకు ఇచ్చి సబ్సిడీ ద్వారా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడానికి బృహత్తర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ చార్జెస్ లేకుండా ప్రభుత్వము అర్హులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఉప్పల్, ఎల్బీనగర్ ప్రాంతాలు తనను రాజకీయంగా నిలబెట్టాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్య, వైద్యం, గృహం ఈ మూడు వసతులను ప్రతి వ్యక్తికి కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల పాలు అయ్యిందని ఆరోపించారు.

ప్రతిపక్ష పార్టీ సోషల్ మీడియాలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కొంతమంది తమిళనాడు కర్ణాటకకు వెళ్లి రాష్ట్రంలో కరువు రావాలని అఘోర పూజలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి



**- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు**

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, ఉద్యోగ, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐఆధ్వర్యంలో నిర్వహించనున్న రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన గోడపత్రికలను గురువారం శంషాబాద్ మండల కేంద్రంలో సీపీఐ నాయకులతో కలిసి జంగయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రంగారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధికి పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లాలో విద్యా, వైద్య రంగాలను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రహదారులను తక్షణమే అభివృద్ధి చేయాలని అన్నారు.జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి భారీగా లాభాలు ఆర్జిస్తున్నారని, ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో ఆహార కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని జంగయ్య హెచ్చ రించారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే సమయంలో ప్రభుత్వం నిబంధనలను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ఈ నెల 17న చేవెళ్ల పట్టణంలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమవుతుందని, ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెలికంటి సత్యం హాజరవుతారని తెలిపారు.గోడపత్రికల విడుదల కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య, టి. రామకృష్ణ, బుద్ధుల జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కావలి నరసింహ, ఎం. ప్రభులింగం, కన్యగారి నరసింహారెడ్డి, ఆర్. యాదగిరి, నీలమ్మ, శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కే. చందు యాదవ్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## పాపిరెడ్డినగర్ బస్తి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే సమక్షంలో చంద్రారెడ్డి సీఎంసి కమీషనర్ కు వినతి

కూకట్ పల్లి, ఆగస్టు 13 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి జోన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డినగర్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ పాపిరెడ్డినగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ సమక్షంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన కు వినతిపత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేసారు. అందులో ప్రధానంగా బస్తి లోని రోడ్ నే.01..బ్లాక్. బి లో రోడ్ నెం.05..బ్లాక్.. సి లి మంచినీటి సమస్య, రోడ్ నెం.01,02 లలో నూతన రోడ్డు వేయాలని, రోడ్ నెం.8.ఎ, 11.జ. ప్రజ్ఞ హై స్కూల్ వద్ద. నిత్యం రైన్ వాటర్ నిలిచిపోయి ఆ మార్గం అస్తవ్యస్తంగా తయారవ్వడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వివరించారు. అదే విధంగా బస్తి లో నిత్యం వీధి దీపాలు సక్రమంగా వేలాగిపోవడంతో రాత్రుళ్ళు ఇబ్బందికరంగా ఉందన్నారు. వెలగని వీధి దీపాలను తొలగించి కొత్తవి వేయడంతో పాటుగా మరికొన్ని కొత్త లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. పైన పేర్కొన్న సమస్యలు పరిశీలించి తక్షణమే పరిష్కరింప చేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ చాముండేశ్వరి, డిజిఎం శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు, బస్తి నేతలు నరసింహులు ముదిరాజ్, ఏ.ప్రభాకర్, జిబి. కన్నారావు, మనం ఆంజనేయులు, తాటి కిరణ్, దాకూర్ తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేడాన్ ఐలాలో వందల పరిశ్రమలు.. కోట్లలో పన్నులు.. అభివృద్ధి మాత్రం నిల్!

**- గుంతలమయమైన రోడ్లు.. వెలగని వీధి దీపాలు.. సాయంత్రం 7 గంటలకే అంధకారం**

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :



కాటేడాన్ పారిశ్రామిక ప్రాంతంలో వందలాది పరిశ్రమలు కొనసాగుతున్నాయి. పరిశ్రమల నుంచి కోట్ల రూపాయల మేర పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ, అందుకు తగ్గట్టుగా మౌలిక వసతుల అభివృద్ధి మాత్రం జరగడం లేదని కంపెనీ యాజమాన్యాలు, కార్మికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాటేడాన్ ఐలా కార్యాలయానికి కనీసం పేరు బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని అనేక రహదారులు పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకున్నాయి. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు, వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. మరోవైపు పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో సాయంత్రం 7 గంటలకే అంధకారం అలుముకుంటోంది. దీంతో విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే మహిళా కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో రహదారులపై ప్రయాణించడం ఇబ్బందిగా మారిందని కార్మికులు పేర్కొంటున్నారు. పరిశ్రమల నుంచి పన్నులు క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నప్పుడు, పారిశ్రామిక ప్రాంతానికి అవసరమైన రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను ఎందుకు కల్పించడం లేదని కంపెనీ యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. కాటేడాన్ ఐలాలో పరిశ్రమలు పెరుగుతున్నప్పటికీ, మౌలిక వసతులు మాత్రం రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నాయని స్థానికులు అంటున్నారు. పరిశ్రమలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తే కార్మికులు, వాహనదారులు, వ్యాపార సంస్థలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి కాటేదాన్ ఐలాలోని రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కంపెనీ యాజమాన్యాలు, కార్మికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## తెలంగాణ రూపురేఖలు మార్చిన కేసీఆర్ పాలన

**- చారిత్రాత్మక అభివృద్ధి దిశగా పదేళ్ల ప్రగతి**

**- కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్**

రాజేంద్రనగర్, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయ కత్వంలో పదేళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ తెలిపారు. 2014కు ముందు తెలంగాణ పరిస్థితులు, ఆ తర్వాత జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే మార్పు స్పష్టంగా కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు, ఆసరా పింఛన్లు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్, సాగునీటి విస్తరణ, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి, ఐటీ రంగంలో ఉద్యోగాలు, ఎగుమతుల పెరుగుదల వంటి అనేక అంశాల్లో తెలంగాణ ముందడుగు వేసిందన్నారు. రైతుబంధు ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు, ఆసరా పింఛన్లను పెంచి పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు అండగా నిలిచారని తెలిపారు. వైద్య కళాశాలలు, ఎంబీబీఎస్ సీట్లు, గురుకులాల సంఖ్య పెరగడం ద్వారా విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు.

ఐటీ ఎగుమతులు, ఐటీ ఉద్యోగాల పెరుగుదలతో తెలంగాణ దేశంలోనే ప్రముఖ ఐటీ కేంద్రంగా ఎదిగిందని ఎస్. వెంకటేష్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తి పెరగడం, సాగు విస్తీర్ణం విస్తరించడం రాష్ట్ర వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుకు నిదర్శనమన్నారు. ఒక దశాబ్దపు తెలంగాణ అభివృద్ధికి ఈ గణాంకాలే అద్దం. ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధికి కేసీఆర్ పాలన బలమైన పునాది వేసింది అని డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ పేర్కొన్నారు.



# నాగర్‌కర్నూల్

## కొల్లాపూర్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎంపిక..

ఆగస్టు13 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

కొల్లాపూర్ మున్సిపాలిటీ (అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం) కోఆప్షన్ సభ్యుల ఎంపిక గురువారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని కొల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ లో జరిగినది. కొల్లాపూర్ శాసనసభ్యులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరుకాగా జరిగిన కొల్లాపూర్ మున్సిపాలిటీ ఆప్షన్ సభ్యుల ఎంపికలో మేకల శిరీష, పిన్నం శెట్టి శేఖర్, నస్రీన బేగం, అబ్దుల్ నయీం లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ తెలియజేశారు.

కో ఆప్షన్ ఎన్నికల లో కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి, వైస్ చైర్మన్ రహీం పాషా తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గోదామును ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆగస్టు13 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



రేవల్లి మండలం తలుపునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గోదాములను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన గాజుల కృష్ణయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారులు

ఆగస్టు13 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :




ప్రజలకు జవాబుదారులం అనే విషయాన్ని అధికారులు మార్చిపోవద్దని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి అధికారి అంకితభావంతో విధులు నిర్వహించాలని ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ప్రజాభవన్ లో నిర్వహించిన మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోల 560 మంది శిక్షణ కార్యక్రమానికి చిన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం గ్రామాల నుంచి వచ్చే ప్రజలతో ఓపికగా మాట్లాడలన్నారు.

## మెడికల్ కాలేజీలో సదరం మూల్యాంకన కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్‌కర్నూల్ జిల్లాలో మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదరం మూల్యాంకన కేంద్రాన్ని దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ ప్రక్రియను మరింత సులభతరం చేసి, వారికి అవసరమైన ధ్రువపత్రాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రయోజనాలు సులభంగా అందేలా ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అవసరమైన సేవలు వారి సమీపంలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సదరం కేంద్రం ద్వారా దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను సూచించారు. దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యం మెరుగైన సేవలు అందించడమే ధ్యేయం ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు ,మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర , మున్సిపల్ కౌన్సిలర్లు అనంత అలివేలమ్మ , పడిగే శంకర్,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ పద్ధతిలో పోస్టుల భర్తీ ఇంటర్వ్యూలు

నాగర్ కర్నూల్ ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్య ఆస్పత్రిలో పనిచేయుటకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి 17-08-2026 నిర్వహించడం ఇంటర్వ్యూలు జరుగుతుందని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎండి దావూద్ సులేమాన్ తెలిపారు. ఇట్టి పోస్టులకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల అనుగుణంగా అర్హత కలిగిన అభ్యర్థులు 17-08-2026 నాడు ఉదయం11 :00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల నాగర్ కర్నూల్ నందు సంప్రదించాలన్నారు. అన్ని పోస్టులు భర్తీ అయ్యేవరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించబడును . మరిన్ని వివరాలకు www.gmcnagarkurnool.org సంప్రదించగలరు.

# ప్రపంచ అవయవ దాన దినోత్సవం




అవయవ దానం ప్రాణదానం దానం

నాగర్ కర్నూల్ ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం కార్యక్రమానికి గౌరవ అతిథి డిప్యూటీ డియంఎచ్ఓ భీమా నాయక్ మరియు మున్సిపల్ ఛైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనందకుమార్ హాజరయ్యారు. భీమా నాయక్ మాట్లాడుతూ అవయవ దానం ప్రాణదానం మనం పోతూ నలుగురి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన మానవత్వం నేటి యువత చైతన్యం అవ్వాలని ప్రతి ఒక్కరు జీవన్ దాన్ మరియు నోటో వెబ్ సైట్ లో ప్రతిజ్ఞ చూసుకోవాలన్నారు.

ఛైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనందకుమార్ మాట్లాడుతూ అవయవ దానం అన్ని దానల కంటే అవయవ దానం గొప్ప దానం అన్నారు గ్రామలలో అవయవ దానం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు మూఢనమ్మకాలు స్వర్గం-నరకం,శాంతి అనేవి ఏవి ఉండవు అని అపోహలు నుంచి నేటి యువత చైతన్యం అవ్వాలని అన్నారు నా మరణాంతరం ఆర్గాన్స్ డోనేట్ చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం మాట్లాడుతూ మన దేశంలో కిడ్నీ, కాలేయం, గుండె వంటి కీలక అవయవాలు విఫలమై లక్షలాది మంది ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సరైన సమయంలో అవయవాలు దొరకక




చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఒక బ్రెయిన్ డెడ్ వ్యక్తి తన గుండె, కాలేయం, కిడ్నీలు, ఊపిరితిత్తులు మరియు నేత్రాలను దానం చేయడం ద్వారా సుమారు ఎనిమిది మందికి కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చు అన్నారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా యువతకు ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు అందరికీ అభినందనలు తెలియజేశారు. తెలంగాణ ఆర్గాన్ బాడీ డొనేషన్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత అవయవ దానంపై ఉన్న అపోహలను వీడి, సమాజంలో దీనిపై చైతన్యం తీసుకురావడంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాజేందర్ , విక్రమ్ కుమార్,జుబైర్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్లలో రోడ్ల విస్తీర్ణం, హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**మున్సిపల్ కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశాలు**

నాగర్ కర్నూల్ ఆగస్టు 13( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు ప్లాట్ల లేఅవుట్లపై జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సందర్శించారు. పట్టణ విస్తరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రైవేటు లేఅవుట్లు ,పట్టణాభివృద్ధి క్రమబద్ధంగా సాగేందుకు, ప్రజలకు భవిష్యత్తులో రహదారులు, మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, కలెక్టర్ ఆదేశించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదురుగా, జిల్లా ఎస్పీ ఎదురుగా, జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రైవేటు లేఅవుట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, లేఅవుట్ల ఏర్పాటు ప్రభుత్వ నిబంధనలు, మున్సిపల్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందా లేదా అనే అంశాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

లేఅవుట్లలో ప్లాట్ల విభజన, రహదారుల ఏర్పాటు, రోడ్లకు కేటాయించిన స్థలం, లేఅవుట్ హద్దులు, ఇతర మౌలిక సదుపాయాలకు కేటాయించిన ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. లేఅవుట్ అభివృద్ధి సమయంలో నిబంధనలకు అనుగుణంగా స్థలాలను కేటాయించారా, రహదారుల విస్తీర్ణం నిర్ణీత ప్రమాణాల మేరకు ఉందా, లేఅవుట్ హద్దులు సక్రమంగా నిర్ధారించారా అనే విషయాలపై లేఅవుట్ ల పరిశీలించి అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు లేఅవుట్ల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకే జరగాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా లేఅవుట్లలో రహదారులు, ప్రజా అవసరాలకు కేటాయించే స్థలాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిర్దేశించిన ప్రదేశాలను నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత సంబంధిత నిర్వాహకులపై ఉందన్నారు.

ప్రైవేటు లేఅవుట్ల విషయంలో మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు ఏర్పాటు చేయకుండా ముందస్తు పర్యవేక్షణ చేపట్టాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన లేఅవుట్లను కూడా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా నిర్ధారించాలని కలెక్టర్ తెలిపారు.

లేఅవుట్లలో రహదారుల విస్తీర్ణం అత్యంత కీలకమైన అంశమని, భవిష్యత్తులో జనాభా పెరుగుదల, వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని రహదారుల వెడల్పు, హద్దులు నిబంధనల మేరకు ఉండేలా చూడాలని, రహదారులకు కేటాయించిన స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను




ఆదేశించారు.

అదేవిధంగా లేఅవుట్ల హద్దులు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములు, రహదారులు లేదా ప్రజా అవసరాలకు సంబంధించిన స్థలాలు ఆక్రమణకు గురికాకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. లేఅవుట్లను అనుమతించే సమయంలోనే అన్ని నిబంధనలను కచ్చితంగా పరిశీలించాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి లేఅవుట్లు ఏర్పాటు చేసినట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, లేఅవుట్లకు సంబంధించిన అనుమతులు, నిబంధనల అమలుపై అధికారులు స్పష్టమైన పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు.

మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రణాళికకు అనుగుణంగా అభివృద్ధి జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేఅవుట్ల విషయంలో ఎలాంటి అవకతవకలకు, నిబంధనల ఉల్లంఘనలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.


ప్రైవేటు లేఅవుట్లను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులను గుర్తించి వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. లేఅవుట్లకు సంబంధించిన రికార్డులు, అనుమతులు, స్థల వివరాలను పరిశీలించి, నిబంధనల మేరకు ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు లేఅవుట్లకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ దుకాణాలలో స్థానికులకు మాత్రమే అవకాశం కల్పించాలి

నాగర్ కర్నూల్ ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలో ముస్లిం అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ మక్సూద్ కు నాగర్ కర్నూల్ పట్టణ ముస్లిం మైనార్టీ యువకులు వినతిపత్రం అందించారు. వక్ఫ్ కాంప్లెక్స్ దుకాణ వెనుక భాగంలో ఎక్స్టెన్షన్లకు అనుమతులు ఇవ్వవద్దని, నాగర్ కర్నూల్ పట్టణ స్థానికులను కాదని చుట్టుపక్కల గ్రామాలు ఇతర ప్రాంతాల వారికి దుకాణాలను కేటాయించవద్దని అని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న కాంప్లెక్స్ కమిటీ కార్యాలయం అక్కడి నుంచి తరలించరాదని అదేవిధంగా దాని వెనుక భాగంలో నిర్మించ తలపెట్టిన యు టైప్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేపట్టవద్దని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నాగనూలు రోడ్డున గల కాంప్లెక్స్ స్థలంలో దుకాణాల కోసం డిపాజిట్ చేసిన వారికి దుకాణాలు కేటాయించాలని 10 ఏళ్ళు గడుస్తున్న అట్టి నిర్మాణ పనులు చేపట్టలేదని వెంటనే పనులు చేపట్టాలని కోరారు. ముస్లిం అడ్వైజరీ కమిటీ ద్వారా కాంప్లెక్స్ కమిటీకి ఈ అంశాలపై దృష్టి పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని



వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ యువకులు మహమ్మద్ నసీర్, మహమ్మద్ హస్సేన్, మహమ్మద్ గౌస్, సాజిద్, నిజాం, అహ్మద్ బాబాజీర్ తదితరులు ఉన్నారు.



## అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 25 ఏళ్ల కారాగార శిక్ష

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 13 (వార్తా వేదిక సూర్య )

30 మే 2020 న మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో గురువారం నల్లగొండ జిల్లా ఫోక్సో న్యాయస్థానం తీర్పును వెలువరించింది. తీర్పుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 30 మే 2020 న మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధిత మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద కరీంనగర్ కు చెందిన నిందితుడు మహమ్మద్ జాకీర్ బాబా పై కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుడు సదర్ మైనర్ బాలికను సామాజిక మాధ్యమాలలో పరిచయం ఏర్పరచుకొని మిర్యాలగూడెం వచ్చి బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లి అత్యాచారం చేయడం జరిగింది.విచారణ అనంతరం ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ బలమైన వాదనలతో ఏకీభవించిన గౌరవ న్యాయస్థానం గురువారం నిందితునికి 366(2) (ఐ) కిడ్నాప్ కింద 5 సంవత్సరాలు కారాగార శిక్ష, సెక్షన్ 3 ఢ 4 ఫోక్స్ ఆక్ట్ 2012 కింద 20 సంవత్సరాల కారాగార శిక్ష, మొత్తంగా 25 సంవత్సరాల కారాగార శిక్ష పోక్సో న్యాయస్థానం న్యాయమూర్తి విశ్వనాథ్ కులకర్ణి దిలీప్ రావు విధించడం జరిగింది. బాధిత మైనర్ బాలికకు 5 లక్షల రూపాయల కంపెన్సేషన్ న్యాయస్థానం ప్రకటించింది. అప్పటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ రెడ్డి, సి.డి.ఓ బి. అఖిల్, భరోసా లిగల్ ఆఫీసర్ మామిడి కల్పన తదితర అధికారులు కేసు విచారణ లో తోడ్పాటు అందించారు.

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండస్థలాలు ఇవ్వాలి : సిపిఎం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 13 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం కార్యాలయంలో పట్టణ విస్తృత సమావేశం జరిగింది. నల్గొండ పట్టణంలో జీవనోపాధి కోసం గత 30 సంవత్సరాల క్రితం వలస వచ్చి అద్దె ఇళ్లలో ఉంటూ హమాలీ, భవన నిర్మాణం, ఇంటి పనివారులు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, పవర్లూమ్ కార్మికులు, టైలరింగ్ కార్మికులు, పెయింటర్స్, ఫుట్పాత్- డబ్బాలు, తోపుడు బండ్లు, షాప్ గుమస్తాలు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న పేదలు సుమారు 20వేల మంది ఇండ్లు లేక ఇంటి అద్దెలు కట్టలేక, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల భారంతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 1999 తర్వాత నల్గొండ పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం భూమి సేకరణ చేసి పంపిణీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ కేంద్రాలలో ఇందిరమ్మ టవర్స్ పేరుతో నిర్మాణాలు చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని ప్రకటిస్తున్న పథకాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోక్యం చేసుకొని నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో వెంటనే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, అద్దంకి నరసింహ, గంజి నాగరాజు, గంజి రాజేష్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన గోదాములు, అగ్రి ఔట్ లెట్స్ 13 , మినరల్ వాటర్ ప్లాంట్ కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ ప్రారంభోత్సవం

నాగర్ కర్నూల్ ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా చిన్నముద్దునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గోదాములు, అగ్రి జెట్స్ 13, మినరల్ వాటర్ ప్లాంట్ కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు రైతులకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాములు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించే కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ ప్రజలకు ఉపయోగపడే మినరల్ వాటర్ ప్లాంట్ వంటి సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

చిన్నముద్దునూరు గ్రామ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు ,పిఎసిఎస్ ఛైర్మెన్ భాస్కర్ రెడ్డి , సర్పంచ్ రుక్సాన ఖదీర్ ,పిఎసిఎస్ ఉప అధ్యక్షులు యాదయ్య , మండల నాయకులు, సర్పంచ్, ఉప సర్పంచ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 86
శుక్రవారం
14 ఆగష్టు 2026



## ఆటో, క్యాబ్ డ్రైవర్ల రాష్ట్ర సదస్సులో జిల్లా ప్రతినిధులు..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య ):** హైదరాబాద్‌లోని సుందయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆటో, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సులో మహబూబ్ నగర్ జిల్లా ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, జిల్లా కార్యదర్శి ఎం. రాంమోహన్ పాల్గొన్నారు. ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

తెలంగాణ రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆటోలు, క్యాబ్‌లు, స్కూల్ వ్యాన్ డ్రైవర్లు నిరవధిక సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. సమ్మె ప్రారంభమయ్యేలోపే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆటో, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు...

### మహబూబ్‌నగర్ వెళ్లే మార్గంలో పిచ్చి మొక్కల తొలగింపు...

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య ):**



రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా యన్మన్‌గండ్ల గేటు మూలమలుపు వద్ద మహబూబ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై జేసీబీ సహాయంతో రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు.

మూలమలుపు వద్ద వాహనదారులకు స్పష్టమైన దృశ్యమానం ఉండేలా ఈ చర్యలు చేపట్టారు. ప్రమాదాల నివారణతో పాటు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు నవాబుపేట ఎస్ఐ వాకిటి నరేందర్ తెలిపారు.

## 14, 15, 16 తేదీల్లో ఉచిత వైద్య శిబిరం..

### జడ్చర్లలో నోవస్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వైద్య సేవలు..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య ):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్లలోని నోవస్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ఆధ్వర్యంలో ఆగస్టు 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

డా. ప్రణయ్,ఎండీ , డి ఎం కార్డియాలజీ, డా. ఎన్. ప్రతిమ,ఎండీ. డెర్మటాలజీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరంలో ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు, సలహాలు అందించనున్నారు.

పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వైద్య శిబిరం ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుంది.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా అభిమన్యు రెడ్డి..

### అంత్యక్రియల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య ):**



కష్టకాలంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నంద్యానాయక్ తండాకు చెందిన కొడవాత్ హన్య నాయక్ (58) మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

మృతుడి కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. బాధిత కుటుంబానికి తమ వంతు సహకారం అందిస్తూ అండగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్, వార్డు సభ్యులు మహమ్మద్ సిరాజ్, రవి నాయక్, పన్ని మోహన్ నాయక్, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తతే అందరికీ ఆయుధం..






## సురక్షా కా తిరంగా -- స్టే Alert, స్టే అవేర్నెస్ , స్టే సైబర్ సేఫ్ " సందేశంతో సైబర్ భద్రతపై అవగాహన...

### సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 13 (వార్త వేదిక సూర్య ):** మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్‌వీడీసీ కళాశాలలో సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి, ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న కొద్దీ మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, సోషల్ మీడియా, డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతోందని, అదే సమయంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నకిలీ పెట్టుబడి పథకాలు, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్, లోన్ యాప్ మోసాలు, క్యూ ఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో మోసాలు, సోషల్ మీడియా మోసాలు, "డిజిటల్ అరెస్ట్" వంటి నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

అధిక లాభాలు వస్తాయని చెప్పే అనుమానాస్పద పెట్టుబడి పథకాలను నమ్మవద్దని, ఏదైనా సంస్థ, యాప్ లేదా వ్యక్తి పెట్టుబడుల కోసం సంప్రదించినప్పుడు వారి అధికారిక వివరాలు, ప్రభుత్వ అనుమతులు, సంబంధిత ఆర్థిక నియంత్రణ సంస్థల అనుమతులను ముందుగా పరిశీలించాలని తెలిపారు.


ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పేవారిని నమ్మి డబ్బులు చెల్లించవద్దని, లాటరీ, గిఫ్ట్, క్యాష్‌బ్యాక్, కస్టమర్ కేర్ పేర్లతో వచ్చే అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

"డిజిటల్ అరెస్ట్" పేరుతో సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి పోలీసులు, సీబీఐ, ఈడీ లేదా కోర్టు అధికారులమని చెప్పి భయపెట్టి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయరని స్పష్టం చేశారు. ఇలాంటి కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

బ్యాంకు ఖాతా నంబర్లు, ఓటీపీ, యూపీఐ పిన్, ఏటీఎం కార్డు వివరాలు, పాస్‌వర్డ్‌ల వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదని విద్యార్థులకు సూచించారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.

అనంతరం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన సైబర్ భద్రత అవగాహన వీడియోలను విద్యార్థులకు ప్రదర్శించారు. సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న తాజా విధానాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో సురక్షా కా తిరంగా -- స్టే అలెర్ట్ , స్టే అవేర్నెస్ , స్టే సైబర్ సేఫ్ "సందేశంతో కూడిన పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

**హైదరాబాద్ ఆగస్టు 13 ( వార్తా వేదిక సూర్య )** ఈ నెల 16న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలో చేపట్టనున్న పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం సమీపంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో చేపడుతున్న పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి సంబంధించిన పైలాన్ తుది పనులతో పాటు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి మంత్రి పరిశీలించారు.

పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులను, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్ మంత్రికి వివరించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సీతక్క ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించిన మంత్రి భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్ తదితర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గతంలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుని గట్టమ్మ దేవాలయం సమీపంలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రహదారి పనులకు సంబంధించిన పైలాన్‌ను ఆవిష్కరిస్తారని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రహదారి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభిస్తారని మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసే సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్‌లో వివిధ జిల్లాల కలెక్టర్లు పదవి నుంచి తొలగించిన సర్పంచులు దాఖలు చేసిన అప్పీళ్లపై విచారణ కూడా జరిగింది. ట్రిబ్యునల్ సభ్యుడు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రామిరెడ్డి, మరో సభ్యుడు బాస వెంకట వేణుగోపాల్ యాదవ్‌తో కలిసి అప్పీలుదారులు, ప్రతివాదుల తరఫు న్యాయవాదుల వాదనలు విన్నట్లు తెలిపారు. సర్పంచులు తమ పదవీకాలంలో ఎదుర్కొన్న అంశాలు, వారిపై వచ్చిన ఆరోపణలు, సంబంధిత అధికారుల ఆదేశాలు, అప్పీళ్లలో పేర్కొన్న కారణాలను సమగ్రంగా పరిశీలించినట్లు చెప్పారు. సంబంధిత రికార్డులు, ఆధారాలు, ఇరుపక్షాల వాదనలను నిష్పక్షపాతంగా పరిశీలించి చట్టప్రకారం తగిన నిర్ణయం తీసుకోవడం ట్రిబ్యునల్ బాధ్యత అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ప్రభుత్వం బాధ్యతలు..

### ఆగస్టు 15న భూపాలపల్లిలో జాతీయ పతాకావిష్కరణ..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 13 (వార్త వేదిక సూర్య ):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2026 ఆగస్టు 15న ఉదయం 9:30 గంటలకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించనున్నారు. దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. తెలంగాణలోనూ స్వాతంత్ర్య వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వివిధ జిల్లాల్లో జాతీయ పతాకావిష్కరణకు ప్రముఖులను ప్రభుత్వం నామినేట్ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే వేడుకలకు ప్రభుత్వ విప్,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని నియమించింది. జాతీయ పతాకావిష్కరణ అనంతరం యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించనున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి



కార్యక్రమాలను వివరించనున్నారు.

# ఘనంగా రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు..



## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 13(వార్త వేదిక సూర్య ):** దేవరకద్ర మండలం వెంకటయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయానికి వెళ్లేందుకు నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డును ప్రారంభించారు. తదుపరి జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డు--ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులను పంపిణీ చేసి వారిని అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ పేరుతో సేవ చేయడం అభినందనీయం

- మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్
- మటూరులో ఘనంగా సుదగాని పద్మ 20వ వర్ధంతి
- ఉచిత వైద్య శిబిరం, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** కీర్తిశేషులు సుదగాని పద్మ 20వ వర్ధంతిని పురస్కరించుకుని తమ కుమారుడు సుదగాని ఉదయ్ కిరణ్ చేపట్టిన సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కొనియాడారు. గురువారం మోటకొండూరు మండలం మటూరు గ్రామంలో సుదగాని పద్మ కుటుంబ సభ్యులు, టీఎక్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష పడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్.. పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులు చదువుకునే వయసులో లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగితే విజయాలు వాటంతట అవే వస్తాయనీ, దాతలు అందించే ఇలాంటి ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి అని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, ప్రముఖ కవి, రచయిత, కోదారి శ్రీను, ఎవరెస్ట్ శిఖర అధిరోహిని అన్విత, సింగర్ యాట సంధ్య, టీఎక్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శోభన్, సర్పంచ్ జన్నే సిద్ధులు, పద్మ కుటుంబ సభ్యులు సుదగాని రాజయ్య, ఉదయ్ కిరణ్, శ్రీరామ్, గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# యాదాద్రి భువనగిరి

## భారత దేశ నమూనాలో క్రిష్ణవేణి విద్యార్థులు

**రామన్నపేట ఆగస్టు 12( వార్తా వేదిక సూర్య ) :** ఈ నెల 15 న జరుగబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు గురువారం వినూత్నంగా తమ పాఠశాల ప్రాంగణంలో భారత దేశ నమూనాను ప్రదర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులచే వినూత్నంగా నిర్వహించిన భారత దేశ నమూనా ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. వినూత్నంగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి అభినందించారు.



## నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు ఏఐకేఎస్ జాతీయ మహాసభ

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

**వలిగొండ: ఆగస్టు 13 ( వార్తావేదిక సూర్య ):** నల్లగొండ ప్రాంతీయ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలకు చాటిచెప్పే లక్ష్యంతో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ మహాసభను నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ పిలుపునిచ్చారు. 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభ జయప్రదం కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం జిల్లా వర్క్ షాప్ ను మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న లక్నోలో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ దేశంలో 90 ఏండ్లుగా రైతాంగ హక్కుల కోసం పోరాడుతోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు పలాసా (1940), విజయవాడ (1944), ఖమ్మం, గుంటూరు (2010)లలో నాలుగు జాతీయ మహాసభలు జరిగాయని, ప్రతి మహాసభ రైతాంగ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి,రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ బూర్గు కృష్ణారెడ్డి,కోట రామచంద్రారెడ్డి, కందడి సత్తిరెడ్డి, చీరిక అలివేలు, పైళ్ల యాదిరెడ్డి, చీరిక సంజీవరెడ్డి,ప్రజా సంఘాల నాయకులు సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య, కోమటిరెడ్డి చంద్రారెడ్డి,బొడ్డుపల్లి వెంకటేష్,బోలగాని జయరాములు,మద్దెపురం రాజు, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, బుర్రు అనిల్ జిల్లా నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలో చెట్టు విరిగిపడి విద్యార్థిని మృతి

- భువనగిరి బాగాయత్ ప్రభుత్వ పాఠశాలలో విషాదం
- బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీఆర్‌ఎస్‌వీ నాయకుడు అరవింద్ ముదిరాజ్

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య:-** భువనగిరి పట్టణంలోని బాగాయత్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాఠశాల ఆవరణలో ఆకస్మాత్తుగా ఓ భారీ చెట్టు విరిగిపడటంతో మూడో తరగతి చదువుతున్న అలీనా (8) అనే విద్యార్థిని అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఈ ప్రమాదంలో మరికొందరు విద్యార్థులకు కూడా గాయాలయ్యాయి. కళ్లెదుటే ఆడుకుంటున్న చిన్నారి విగతజీవిగా మారడంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి :** విద్యార్థిని మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ నాయకుడు ఏర్పుల అరవింద్ ముదిరాజ్ వెంటనే పాఠశాలను సందర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ఇలాంటి దుర్ఘటన జరగడం అత్యంత బాధాకరమన్నారు. చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే ఘటనలో గాయపడిన ఇతర విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- బోయ రాములు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు

**నారాయణపూర్ ఆగస్టు 13 వార్తా వేదిక సూర్య** ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల పరిష్కరించడం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం నారాయణపూర్ మండల తహశీల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగాజిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బోయ రాములు మాట్లాడుతూ ప్రభుత్వం పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న 6 డీ ఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల మేనిపెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం సి పి యస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని , ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ను ఏర్పాటు చేయాలని కే జి వి బి మరియు గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలని,హెల్త్ కార్డ్ అన్ని రిఫరల్ హాస్పిటల్స్ లో వెంటనే అమలు అయ్యో విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు బొమ్మగాని ముత్యాలు, ప్రభాకర్,వంశీకృష్ణ,అమృత చారి,బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓబీసీల హక్కుల సాధన, పార్టీ బలోపేతమే లక్ష్యం: బాలు యాదవ్

**యాదాద్రి భువనగిరి /వార్తా వేదిక సూర్య:-** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఓబీసీ డిపార్ట్‌మెంట్ జనగామ జిల్లా అబ్జర్వర్‌గా మేకల బాలు యాదవ్ నియమితులయ్యారు. ఓబీసీ వర్గాల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి, కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ మేరకు ఆయనకు ఈ బాధ్యతను అప్పగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.



**సీఎంకు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు :** తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డికి, టీపీసీసీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్, కన్వీనర్లకు బాలు యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

**ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తాం :** ఈ సందర్భంగా మేకల బాలు యాదవ్ మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల సంక్షేమం, హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తోందని అన్నారు. కాగా, మేకల బాలు యాదవ్ అబ్జర్వర్‌గా నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలయ్య దశదినకర్మలో పాల్గొన్న ఉద్యమకారుల ఫోరం నాయకులు



**వలిగొండ:ఆగస్టు 13 ( వార్తావేదిక సూర్య ):** ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం ఆయన స్వగ్రామం లింగరాజు పల్లి లో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ గంధ మల్ల బాలయ్య ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యమకారుల ఫోరం ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చేవాడని ఆయన స్ఫూర్తితో ఉద్యమకారుల హక్కులు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బీసి సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఉద్యమకారుల ఫోరం నాయకులు బొడిగెసుదర్శన్, ఫోరం జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, కదిరేని స్వామి, రామన్నపేట ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్ ,కొండూరు సత్తయ్య, నీలమ్మ, ఎదురుగట్ల యాదగిరి, పల్లెర్ల రామచందర్, సందయ్య,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

- టీబీ రహిత గ్రామంగా 'మాటూరు'ను తీర్చిదిద్దుదాం
- స్క్రీనింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ జన్నె సిద్ధులు
- 131 మందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ

**మోటకొండూరు,ఆగస్టు 13(వార్త వేధిక సూర్య):-** క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో, కలిసికట్టుగా కృషి చేయాలని మాటూరు గ్రామ సర్పంచ్ జన్నె సిద్ధులు పిలుపునిచ్చారు. మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలోని మాటూరు గ్రామపంచాయతీలో గురువారం జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా.. 'టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల క్యాంపెయిన్'ను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన టీబీ స్క్రీనింగ్ కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని, మాటూరును టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు.

**ఆరంభంలోనే గుర్తిస్తే పూర్తి నివారణ..**

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు (హెచ్.ఈ.ఓ.లు) నరసింహ, శ్రీనివాస్, సూపర్ వైజర్ సుగుణ మాట్లాడుతూ.. క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవడం, తగిన పోషక విలువలు గల ఆహారం తినడం, చక్కని జీవనశైలిని పాటించడం ద్వారా టీబీని పూర్తిగా నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని వారు సూచించారు.



**విస్తృతంగా వైద్య పరీక్షలు....**

ఈ వైద్య శిబిరంలో మొత్తం 131 మంది అవుట్ పేషెంట్లకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 72 మందికి ఎక్స్-రేలు తీయగా, 25 మందికి కళ్లె పరీక్షలు చేశారు. అలాగే ఇతరులకు మధుమేహం (షుగర్), రక్తపోటు (బీపీ) వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీ వైద్య సిబ్బంది ఎస్.టి.ఎస్ జ్యోతి, ఎస్.టి.ఎల్.ఎస్ నటేష్, ఎయిమ్స్ టెక్నీషియన్లతో పాటు స్థానిక ఆరోగ్య కార్యకర్తలు జయ, విజయరాణి, ఆశ కార్యకర్తలు జయమ్మ, సంతోష, రేణుక, మేఘమాల, మహేశ్వరి, భార్గవి,గ్రామ పంచాయతీ సెక్రటరీ సాయికుమార్, పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో గాయపడిన బాలుడికి ఆర్థిక సహాయం



**మోత్కూరు, ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడపలో ఇటీవల కోతుల దాడిలో గాయపడిన ఐదేండ్ల బాలుడు యశ్వంత్ ను గురువారం మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా పరామర్శించారు. అనంతరం నిరుపేద కుటుంబమైన యశ్వంత్ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వెంకన్న గుప్తా మాట్లాడుతూ కొండగడపలో కోతుల బెడద ను శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న , మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు,స్థానికులు కన్నెబోయిన లింగం,దండ బోయిన వెంకన్న,సూదగాని యాదగిరి ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ఈత, ఖర్జూర మొక్కలు నాటిన సర్పంచ్ మంజుల నర్సింహా గౌడ్



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం సొసైటీ భూమిలో ఈత, ఖర్జూరం చెట్లు నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్, ఉప సర్పంచ్ కానుకుంట్ల సారయ్య, వార్డు సభ్యులు అంబోజు రాములు, అంబోజు కృష్ణ, గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి, కమిటీ మెంబర్ తండ మచ్చగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్, ఉపాధి హామీ సభ్యులు వెంకటయ్య, యాదయ్య, చెన్నయ్య, ప్రతాపరెడ్డి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై పోలీసుల అవగాహన

- గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ కుమారస్వామి యాదవ్
- కాటేపల్లి ప్రాథమిక పాఠశాలలో విజయవంతం

**మోటకొండూరు, ఆగస్టు 13(వార్త వేధిక సూర్య):-** మహిళలు, చిన్నారుల రక్షణే ధ్యేయంగా కాటేపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మోటకొండూరు ఎస్ఐ బి. కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని చట్టాలపై ప్రజలకు, మహిళలకు విశేష అవగాహన కల్పించారు. చట్టాలపై ప్రజలకు సరైన అవగాహన ఉంటే నేరాలను సులభంగా అరికట్టవచ్చని ఎస్ఐ ఈ సందర్భంగా వివరించారు.

**.....నేరాలపై అవగాహన - అప్రమత్తతే ఆయుధం...**

ఈ సదస్సులో ఎస్ఐ కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ.. ప్రధానంగా చిన్నారులు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు కఠినమైన 'పోక్సో' చట్టం ఉందని, దీనిపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు.ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించి రక్షణ పొందాలని ఎస్ఐ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎలక్ట్రికల్ యూనియన్ పట్టణ కమిటీ ఎన్నిక

**మోత్కూరు, ఆగస్టు 13 (వార్త వేదిక సూర్య):** ఎలక్ట్రికల్ యూనియన్ పట్టణ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నూతన అధ్యక్షులు కొణతం మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా యాంపాల ప్రభాకర్ రెడ్డి, తొట్ల యాదగిరి,ఉపాధ్యక్షులుగా చామకూరి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా పొట్టపాక నర్సింహ్మ, కోశాధికారిగా ఏ అశోక్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ స్వామి, ఎ.గోపి, బి. వెంకన్న, ఏ శేఖర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.



వార్త వేదిక సూర్య
సంపుటి : 2, సంచిక : 86
శుక్రవారం ఆగస్టు, 14, 2026



# యాదాద్రి భువనగిరి

# బునాదిగాని కాలువ నీటి విడుదల

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**బీబీనగర్, ఆగస్టు 13 (వార్తావేదిక సూర్య):** భువనగిరి నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ బునాదిగాని కాలువపై చేపట్టిన కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తికావడంతో, బీబీనగర్ మండలం మక్త అనంతారం వద్ద బునాదిగాని కాలువ నీటిని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలువల అభివృద్ధి, ఆధునీకరణ, అవసరమైన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్, సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు, గోలి పింగల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సురకంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మండల నాయకులు,సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఈ ఈ,శైలేందర్, డి ఈ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

**- సర్పంచ్ సంతోష శ్రీనివాస్**



**భువనగిరి రూరల్ , ఆగస్టు 13 , వార్త వేదిక సూర్య :** భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఉన్నంత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫాంలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి గ్రామా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల చదువుకు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింగ్ రావు, స్కూల్ హెడ్ మాస్టర్ సార్ ఉపాధ్యాయుల బృందం, మరియు ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మారపు రామకృష్ణ, లక్ష్మీ బాలరాజు, ఓరుగంటి మానస నాగరాజు, ఎస్.కె గాలిబి యాకూబ్, బిట్కూర్ మహేష్ స్కూల్ చైర్మన్ ఓరుగంటి రమ్య, వైస్ చైర్మన్ బొమ్మరపు అనురాధ తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాగాయత్ పాఠశాల విషాద ఘటనపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 13 ,వార్త వేదిక సూర్య** భువనగిరి పట్టణంలో బాగాయత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన విషాద ఘటన పై భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో చిన్నారి మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. చిన్నారి మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలోకి వెళ్లడం కలచివేసిందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే, ఘటనలో గాయపడిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన అన్ని చర్యలను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున, తన వంతుగా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ముత్యాలమ్మ మారెమ్మ , మహంకాళమ్మ దేవతల విగ్రహాల పున: ప్రతిష్టలో ఎమ్మెల్యే సామేల్

**- నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి**



**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 13 (వార్త వేదిక సూర్య);** అడ్డగూడూరు మండలంలోని ధర్మారంలో ముత్యాలమ్మ, మారెమ్మ, మహంకాళమ్మ దేవతల విగ్రహ పునః ప్రతిష్టలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యతతో దేవాలయాలన్నీ పునర్ నిర్మించడం అభినందనీయమని, అమ్మవారి ఆశీస్సులతో ధర్మారం గ్రామంతో పాటు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా సురక్షితంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న అభివృద్ధి పనులకు,దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 13, వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ యాదాద్రి జిల్లా హర్ ఘర్ తిరంగా కన్వీనర్ తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భువనగిరి రైల్వే స్టేషన్ నుంచి వినాయక నగర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన తిరంగా ర్యాలీని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రజల్లో జాతీయ భావన, దేశభక్తి, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి గౌరవం ఇవ్వాలని, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ప్రధాని మోదీ నిరంతరం ప్రోత్సహిస్తున్నారని అన్నారు. విద్యార్థులు చేతుల్లో త్రివర్ణ పతాకాలు పట్టుకుని దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ఆద్యంతం దేశభక్తి, జాతీయ ఐక్యతను ప్రతిబింబించేలా ఘనంగా సాగింది.

**తిరంగా మన గర్వం -- భారత్ మన శక్తి**

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పాశం భాస్కర్, మాయ దశరథ, తుమ్మల మురళీధర్ రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, చందా మహేందర్, కొప్పుల యాదిరెడ్డి, కదూరి అచ్చయ్య, జైనపల్లి శ్యామ్ సుందర్, పట్నం శ్రీనివాస్, గూడూరు నారోత్తం రెడ్డి, హర్ ఘర్ తిరంగా కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేందర్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట, ఆగస్టు 13 వార్త వేదిక సూర్య )** పంచాయతీ సెక్రటరీల సంఘం అధ్యక్షులు, ఇంద్రపాలనగరం పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రామన్నపేట మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఆత్మీయులు, స్నేహితుల సమక్షంలో నరేందర్ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వీసం నరేందర్ కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**ఆత్మీయతకు వేదికగా మారిన వేడుకలు**

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీసం నరేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

నరేందర్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి స్వామి, నాగటి ఉపేందర్, పెరుమాండ్ల యాదగిరి, అప్పం సురేందర్, బాషమల్ల సంతోష్, కర్నె వినయ్, భూతం శ్రీకాంత్, బాధే అశోక్, చంద్రశేఖర్, నాగటి నరేష్ తదితరులు పాల్గొని వీసం నరేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## తూర్పు గూడెం, మందోల్లగూడం పాఠశాల విద్యార్థుల పట్ల దాతృత్వం



**చౌటుప్పల్ ఆగస్టు 13 వార్తా వేదిక సూర్య** :చౌటుప్పల్ మండలంలోని మందోల్ల గూడెం మాజీ ఉప సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు బోరం ప్రకాశ్ రెడ్డి గారు ప్రాథమిక పాఠశాల తూర్పుగూడెం లోని 25 మంది విద్యార్థులకు, ప్రాథమిక పాఠశాల మందోల్లగూడెం లోని 11 మంది విద్యార్థులకు షూ అందించడం జరిగింది. షూ పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈనాటి చిన్నారులే రేపు భావి భారత పౌరులుగా ఎదుగుతారు కనుక క్రమశిక్షణతో కష్టపడి బాగా చదువుకోవాలని, ఆ రకంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రోత్సహించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొనడం జరిగింది. షూ స్వీకరించిన చిన్నారులు చాలా ఆనందంతో సంతోషపడ్డారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల తూర్పుగూడెం ఏఏపీసీ చైర్మన్ పిట్టల సంతోష , ఏడో వార్డు మెంబర్ మానే రవి కుమార్ , ఎనిమిదో వార్డ్ మెంబర్ గుండు శ్రీశైల ప్రాథమిక పాఠశాల తూర్పుగూడెం ప్రధానోపాధ్యాయులు ఎస్. పరమేష్ , ఉపాధ్యాయురాలు జి. వరలక్ష్మి మందోల్లగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సంధ్య , గ్రామ టిఆర్ఎస్ యువకులు గుండు ప్రశాంత్, నిలిగొండ రఘు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లపై పరిశీలన



**మోత్కూరు,ఆగస్టు 13 ( వార్త వేదిక సూర్య):** మున్సిపల్ మున్సిపల్ పరిధిలో త్వరలో జరగనున్న బోనాల పండుగను ఏర్పాట్లపై గురువారం 3,4,5,6 వార్డులలో మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కౌన్సిలర్లు కొండ శోభ, సోంమల్లు , మొగుళ్ళ అనురాధ వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా ఐడీ కార్డుల పంపిణీ

**– అందజేసిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ హరిశంకర్ గౌడ్**



**మోటకొండూరు ఆగస్టు 13(వార్త వేధిక సూర్య):-** విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, శ్రద్ధగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ఆకాంక్షించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, మోటకొండూరు మండలంలోని చాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హరిశంకర్ గౌడ్ హాజరై విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేశారు.

**గ్రామీణ విద్యార్థులకు అండగా ఉంటాం....**

ఈ సందర్భంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత ర్యాంకులు సాధించేలా వారిని నిరంతరం ప్రోత్సహిస్తామన్నారు. వారసత్వ సంపదతో కాకుండా, కేవలం చదువుకోవడం ద్వారానే సమాజంలో నిజమైన గౌరవం, ఉన్నత హోదా లభిస్తాయని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఫౌండేషన్ సేవలను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ముదిరాజ్, ఉపసర్పంచ్ పెలిమెల్లి భూమయ్య గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాల చైర్ పర్సన్ సి.హెచ్ మమత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు జక్క యాదిరెడ్డి, నాయకులు పబ్బతి భూపాల్ రెడ్డి, అనంతుల వెంకట్ రెడ్డి, వారాల మురళిమోహన్ రెడ్డి, అనంతుల రాజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం ప్రారంభం



**చౌటుప్పల్ ఆగస్టు 13 వార్తావేదిక సూర్య :** నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకమైన వ్యసనానికి అలవాటు పడుతున్న పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో, టీవీ, సెల్‌ఫోన్, బెట్టింగ్ గేమ్స్ తదితర వ్యసనాల నుంచి ప్రజలను, ముఖ్యంగా యువతను విముక్తి చేయాలనే సంకల్పంతో 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమాన్ని చేపట్టారు. భారతదేశంలో 5,000కు పైగా బ్రాంచ్‌లు, విదేశాల్లో 150కి పైగా కేంద్రాలతో సేవలందిస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. చౌటుప్పల్ మండలంలోని బీసీ కాలనీ 10వ వార్డులో ఉన్న బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చౌటుప్పల్ పట్టణంలోని , తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ వెళ్లి విద్యార్థులకు, యువతకు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ మహా ఉద్యమ కార్యక్రమాన్ని చౌటుప్పల్ లో ని తెలంగాణ మోడల్ స్కూల్ లక్కారం, విద్యార్థులతో స్కూల్ యాజమాన్యం తో ప్రతిజ్ఞ చేయించారు ప్రిన్సిపల్ స్వరూప రాణి మాట్లాడుతూ వ్యసనాలకు దూరంగా ఉండాలని నేటి పౌరులే రేపటి ఉజ్వల భారతదేశానికి పునాది ప్రతిరోజు మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఈ ఎడిషన్ నుంచి దూరంగా ఉంటానని మెడిటేషన్ చేయాలి అని సూచించారుఇందులో పాల్గొ న్న వారు బ్రహ్మకుమారి స్వర్ణలత అక్కయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**